GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 సంచిక : 227 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ మంగళవారం 11-02-2025 పేజీలు : 3

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్

- మూడు రోజుల్లో నియమాక ప్రక్రియ పూర్తి
- విద్యాశాఖపై హైకోర్టు ఆగ్రహం

2లో..



## మృతదేహానికి రెండు రోజులు చికిత్స

- తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో
- మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్

3లో..



## అడ్మిన్లు బీ కేర్ ఫుల్

- మీరు జైలుకు వెళ్లే అవకాశం ఉంది
- తండేల్ సినిమా పైరసీపై అల్లు అరవింద్ ఆగ్రహం

3లో..



# కేజ్రీవాల్‌కి పూర్వ వైభవం సాధ్యమేనా ..?

- శీష్ మహాల్ కోసం రూ.40 కోట్ల
- హద్దులు మీరిన సంక్షేమం
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో విఫలం

**టీ మీడియా,ఫిబ్రవరి 10,ఢిల్లీ:**

హస్తనలో అధికారాన్ని ఒడిసిపట్టి.. అగ్రరాజ్య పర్యటనకు బయలుదేరారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. 27 ఏళ్ల చరిత్రను తిరగరాసి మరీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీకి ఇది ఆషామాషీ కాదు. దేశమంతా గెలిచినా అతిరథమహారథులు ఉండే హస్తినలో మాత్రం రెండున్నర దశాబ్దాలుగా బీజేపీకి అధికారం అందనిద్రాక్షగానే మరింది. ఒక్కశాతం ఓటులేని త్రిపురలో దశాబ్దం క్రితమే పగ్గాలు దక్కాయి. కానీ గతంలో అధికారాన్ని అనుభవించిన ఢిల్లీపై పట్టుచిక్కకపోవడం కమలనాథులకు ఓ రకంగా తలవంపుగానే మారింది. పార్టీకి చెందిన అగ్రనేత సుష్మాస్వరాజ్ చివరిసారిగా 1998లో అక్కడ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. మళ్లీ 27 ఏళ్ల విరామం తర్వాత ఢిల్లీలో కాషాయ జెండా రెపరెపలాడింది. అయితే బీజేపీ ఎలా గెలిచింది.. ఎందుకు గెలిచింది అన్న విశ్లేషణలు పక్కనపెడితే.. ఇప్పుడు మనం చర్చ చేయాల్సింది అరవింద్ కేజ్రీవాల్ గురించి.. ఆయన నిర్మించి నడిపిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ గురించి.. ఓ రకంగా ఇది కేజ్రీవాల్ ఓటమి.. ఆయన చేజాతులా కోరితెచ్చుకున్న అపజయం. కేజ్రీవాల్ రైజింగ్ నుంచి ఫాల్ వరకూ ఎన్నో కారణాలు..

**కేజ్రీవాల్ రైజింగ్..**

కేజ్రీవాల్ రాజకీయాల్లో అడుగుపెట్టడమే పెద్ద సంచలనం. 2011కి ముందు వెళితే అవినీతికి వ్యతిరేకంగా జన్ లోక్‌పాల్ కోసం సాగిన ఉద్యమంలో వాలంటీర్‌గా మొదలుపెట్టి ఢిల్లీ వీధుల్లో తనమార్కు చూపించారు. అన్నా హజారేతో పాటు వేదిక పంచుకుని ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. అదే సమయంలో ఆయన ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ పోరాటం కేవలం అవినీతికి వ్యతిరేకంగా మాత్రమే.. రాజకీయ లక్ష్యం కోసం కాదంటూ ప్రకటించారు. కానీ మధ్యతరగతి ప్రజల్లో ఉండే భావన పసిగట్టగలిగారు. అప్పటికే మూడుసార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతను తమకు





అనుకూలంగా మలుచుకోవాలన్న ఉద్దేశంతో రాజకీయపార్టీ వైపు అడుగులువేశారు. రాజకీయమే ఇష్టం లేదన్న ఈ ఐఐటియన్‌కు అవకాశాలు అందిపుచ్చుకున్నారు. ప్రభుత్వాల పట్ల ఉన్న నెగిటీవిటీని తనకు పాజిటీవ్‌గా మార్చుకున్నారు. చదువుకున్నవాళ్లు.. మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండటం ఆయనకు కలిసివచ్చింది. సామాజికవేత్త యోగేంద్రయాదవ్, న్యాయవాది ప్రశాంత్‌భూషణ్, మనీష్ సిసోడియాతో కలిసి ఇండియా అగెనెస్ట్ కరప్షన్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీని ఏర్పాటుచేశారు. అన్నా హజారే రాజకీయపార్టీని వ్యతిరేకించినా కేజ్రీవాల్ మాత్రం వెనక్కుతగ్గలేదు. అప్పటికే షీలా దీక్షిత్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. ఇక 2012లో జరిగిన గ్యాంగ్‌రేప్ మరింత ఆగ్రహానికి గురిచేసింది. ఫలితంగా కేజ్రీవాల్ వ్యూహం ఫలించింది. రాజకీయపార్టీగా ఆయన విజయం సాధించారు. సంపూర్ణ మెజార్టీ రాకపోయినా కూడా అధికారపగ్గాలు అందుకున్నారు. కాంగ్రెస్ బయటనుంచి మద్దతు ఇవ్వడంతో రెండేళ్ల పాటు సీఎంగా తన మార్కు చూపించారు. అయితే మధ్యలో కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకోవడంతో 2015లో ఎన్నికలకు వెళ్లారు. మధ్యతరగతి ప్రజలతో పాటు రెండేళ్ల పాలనలో ఆయన తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు, క్లీన్ ఇమేజ్ పేదలకు కూడా దగ్గర చేసింది. ఫలితంగా ఆయన 53.4శాతం ఓట్లతో ఏకంగా 67 సీట్లు గెలిచారు. 2013లో కాంగ్రెస్, ఆమాద్మీకి కలిపిన వచ్చిన మొత్తం ఓటుబ్యాంకును ఆయన ఒక్కరే కొల్లగొట్టారు. 2020లో కూడా ఆయనకు ప్రజలు పట్టం కట్టారు.

**కేజ్రీవాల్ ఫాల్**

సిస్టమ్‌ని మారుస్తామని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్‌ను సిస్టమ్ పూర్తిగా మార్చేసింది. ఫలితంగానే 2025 ఢిల్లీ ఫలితాలు. ఇండియా కరప్షన్ అగెనెస్ట్ సంస్థ పెట్టినప్పుడు ఉద్యమాలకే పరిమితమవుతామని.. రాజకీయాల్లో అడుగుపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఆ తర్వాత పార్టీ పెట్టి మాటతప్పడం మొదలుపెట్టారు. అయితే ప్రజలు కూడా మార్పు కోరుకున్నారు కాబట్టి ఆయనకు పట్టం కట్టారు. అదేమీ పెద్ద విషయం కాదు..కానీ ఆయనలో మార్పు అప్పుడే మొదలైంది. సీఎంగా అధికారిక హోదాలో కూడా వ్యాగన్ ఆర్ కారులో తిరిగిన కేజ్రీవాల్ ఇటీవల కాలంలో %ూఖఎ%కి మారారు. ఇదొక్కటే కాదు మంత్రులు, ముఖ్యమంత్రికి కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్లు చాలవా అని బలంగా ప్రశ్నించిన కేజ్రీవాల్ చివరకు తన అధికార నివాసం శీష్ మహల్ (అద్దాల మేడ) కోసం రూ.40 కోట్ల ప్రజాధనం ఖర్చు చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. శీష్ మహల్ రూపంలో ఆయనలో వచ్చిన కొత్త మార్పును అత్యంత చైతన్యవంతులైన ఢిల్లీ ప్రజలు గమనించారు. జన్ లోక్‌పాల్ కోసం నినదించిన కేజ్రీవాల్‌లో ఈ రకమైన యాంగిల్ సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆశించలేదు.. ఊహించలేదు..జీరో బడ్జెట్ రాజకీయాలంటూ వచ్చిన కేజ్రీవాల్ చివరకు పంజాబ్, గుజరాత్, గోవా వంటి రాష్ట్రాల్లో ఎన్నికల్లో పోటీచేయడానికి లిక్కర్ పాలసీలను వాడుకుని పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయారు. ఇది కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలన్నది ఆప్ వాదన. అయితే నిజంగా కేజ్రీవాల్ ఆయన పార్టీ నేతలు స్కామ్ చేయకపోతే వ్యవహారం అరెస్టుల దాకా వచ్చేది కాదు. బీజేపీకి రాజకీయ ప్రత్యర్థులైనా.. మమత బెనర్జీ, విజయన్, స్టాలిన్ వంటివాళ్లపై ఇలాంటి ఆరోపణలు రాలేదు.. ఎప్పుడూ అరెస్టు కాలేదంటే వాళ్ల క్లీన్‌చిట్‌తో ఉన్నట్టే కదా.. కానీ కేజ్రీవాల్ వాళ్లలాగా క్లీన్ ఇమేజ్‌ని కాపాడుకోలేకపోయారు. పైగా ఒకప్పుడు అవినీతి ఆరోపణలు వచ్చిన వెంటనే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కేజ్రీవాల్.. తన విషయంలో మాత్రం మినహాయింపు ఇచ్చుకున్నారు. డిప్యూటీ సీఎంగా ఉన్న మనీష్ సిసోడియా అరెస్టు అయిన వెంటనే రాజీనామా చేశారు. కానీ కేజ్రీవాల్ మాత్రం లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైలుకు వెళ్లినా సీఎం పదవికి రాజీనామా చేసేందుకు ససేమిరా అనడం విమర్శలకు తావిచ్చింది. ఆయన ప్రజాస్వామ్య నిబద్ధతను కూడా ప్రశ్నించేలా చేసింది.

**వారసత్వంపై ప్రేమ..**

జైల్లో ఉన్నప్పుడు కేజ్రీవాల్ తన భార్య సునీతాను సీఎంగా చేయాలని బలంగా లాబీయింగ్ చేశారన్నది ప్రధాన విమర్శ. ఆమె కూడా అందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం బాహటంగానే కనిపించింది. అంటే రాజకీయాల్లో వారసత్వాన్ని కొనసాగించడానికి కేజ్రీవాల్ సిద్ధపడ్డారని అర్థం. అంతేకాదు ఆయన జైలుకు వెళ్లిన సమయంలో కేజ్రీవాల్ అధికారికంగా కూర్చునే చైర్‌లో నుంచి సునీత కేజ్రావాల్ ప్రకటన చేయడం పెద్ద దుమారమే రేపింది. ఎన్నికలకు ముందు ప్రజా వ్యతిరేకత వస్తుందని చివరకు అతిశీని సీఎం చేశారు కేజ్రీవాల్. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన చివరకు వారసత్వం వైపు అడుగులు వేసేందుకు ప్రయత్నించారు. అతిశీని సీఎంగా చేసినా కూడా ఆమె కేజ్రీవాల్ కూర్చున్న సీఎం సీటులో కూర్చోకుండా పక్కన చిన్నసీటులో కూర్చోవడం

మిగతా 3లో..

## రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్

- దాడి కేసులో ఆరుగురి అరెస్ట్

**టీ మీడియా,ఫిబ్రవరి 10, హైదరాబాద్ బ్యూరో :**



చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ దాడి ఘటనపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు స్పందించారు. సీఎం స్వయంగా ఫోన్ చేసి రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ ఘటన గురించి ఆరా తీసిన సీఎం, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించడానికి బయలుదేరారు.

**ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్**

రంగరాజన్‌పై దాడి కేసులో ఇప్పటి వరకు ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి సహా మిగతా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వీర రాఘవరెడ్డి మణికొండలో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరం.ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన వారే : ఈ కేసులో అరెస్ట్ చేసిన ఆరుగురిని రిమాండ్‌కు పంపామని డీసీపీ తెలిపారు. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన వారన్నారు. 2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను ప్రారంభించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్నాడు. రామరాజ్యంలో చేరితే రూ. 20వేలు జీతం ఇస్తామని చెప్పాడని డీసీపీ వివరించారు.ఏపీలోని తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించి, రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమ్మని చెప్పాడన్నారు. ఈనెల 6న అందరూ యాప్రాల్‌లో కలుసుకున్నట్లు తెలిపారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫోటోలు, వీడియోలు తీసుకుని ఫోటోలు, వీడియోలతో సోషల్ మీడియాలో ప్రచారం చేశారని డీసీపీ అన్నారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో చిలుకూరుకు 25 మంది నల్ల దుస్తుల్లో వచ్చారని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించి తమకు ఆర్థికంగా సాయం చేయాలని రంగరాజన్‌ను డిమాండ్ చేయగా, ఆయన డిమాండ్లకు అంగీకరించలేదని, అందుకే దాడి చేసినట్లు డీసీపీ తెలిపారు.ఖండించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి : మరోవైపు చిలుకూరి బాలాజీ ఆలయ పూజారిపై జరిగిన దాడిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై దాడి అమానుషమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ దాడిని తీవ్రంగా ఖండించాలన్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలన్నారు.దురదృష్టమన్న పవన్ కల్యాణ్ : అర్చకులు రంగరాజన్‌పై దాడి జరిగిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనైనట్లు తెలిపారు. ఈ ఘటనను దురదృష్టకరమన్న పవన్ ఈ చర్యను ఖండించారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై జరిగింది కాకుండా ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలన్నారు.

## ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ

- అందరి చూపు ఆయన పైనే

**టీ మీడియా,ఫిబ్రవరి 10,ఢిల్లీ:**



ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఫిబ్రవరి 10 నుండి 12 వరకు ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనకు బయలుదేరారు. తన పర్యటన సందర్భంగా, ప్రధానమంత్రి మోదీ వివిధ దేశాధినేతలు, ప్రపంచ టెక్ %జజుఉ%లతో కలిసి పారిస్‌లో జరిగే ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ సమ్మిట్‌కు సహ అధ్యక్షత వహిస్తారు. కొత్త ఆవిష్కరణలు, సైబర్ క్రైమ్ భద్రత, కృత్రిమ మేధస్సు సాంకేతికతకు సహకార విధానాన్ని పెంపొందించడంపై ఈ శిఖరాగ్ర సమావేశం జరుగుతోంది. %ూ×% ప్రపంచ పురోగతిని ఎలా నడిపించగలదో, ప్రజా శ్రేయస్సుకు ఎలా దోహదపడుతుందో చర్చించనున్నారు.ఏఐ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఏఐ యాక్షన్ సమ్మిట్‌లో భారత్ కోచైర్ పాత్ర పోషించనుంది. ఈ పర్యటనలో భారతదేశం-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం మోదీ, మాక్రాన్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. 2047 హొరిజన్ రోడ్‌మ్యాప్ కింద జరుగుతున్న పరిణామాలను ఇద్దరు నేతలు సమీక్షించనున్నారు. ఈ రోడ్‌మ్యాప్ ద్వైపాక్షిక సంబంధాలను, ముఖ్యంగా వాణిజ్యం, సాంకేతికత, రక్షణ వంటి కీలక రంగాలలో మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.అధికారిక పర్యటనలో భాగంగా, ప్రధాన మంత్రి మోదీ, అధ్యక్షుడు మాక్రాన్ చారిత్రాత్మక ఫ్రెంచ్ నగరమైన మార్సెయిల్‌కు వెళతారు. ఇద్దరు అధినేతలు ఫ్రాన్స్‌లో మొదటి భారత కాన్సులేట్‌ను ప్రారంభిస్తారు. ఇది రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. భారత ప్రధాన మంత్రి అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ ప్రాజెక్టును సందర్శిస్తారు. ఇది భారతదేశం కీలక భాగస్వామిగా ఉన్న ఒక ప్రధాన బహుళజాతి ప్రయత్నం. ప్రాజెక్ట్ ప్రపంచ ప్రయోజనం కోసం అణు సంలీన శక్తిని ఉపయోగించుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం ప్రమేయం స్థిరమైన ఇంధన పరిష్కారాలకు దాని నిబద్ధతగా భావిస్తున్నారు.ఈ పర్యటనలో ప్రధాని మోదీ మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలలో అంతిమ త్యాగం చేసిన భారతీయ సైనికులకు నివాళులు అర్పిస్తారు. యుద్ధాలలో పోరాడిన భారతీయ సైనికుల ధైర్యసాహసాలను గౌరవిస్తూ, మార్సెయిల్‌లోని మజార్గ్స్ యుద్ధ శ్మశానవాటికలో ప్రధాని మోదీ నివాళులర్పిస్తారు.

**రెండు రోజుల అమెరికా పర్యటనకు**

ఫ్రాన్స్ పర్యటన తర్వాత, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన కోసం అమెరికాకు వెళతారు. 2025 జనవరిలో అధ్యక్షుడు ట్రంప్ ఎన్నికల విజయం, ప్రమాణ స్వీకారం తర్వాత ఇద్దరు నాయకుల మధ్య జరిగిన తొలి సమావేశం ఇదే కావడం విశేషం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి పదవీకాలంలో విజయవంతమైన సహకారంపై, ముఖ్యంగా భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో నిర్మించాలనే బలమైన కోరికను ప్రధాని వ్యక్తం చేశారు.

సాంకేతికత, వాణిజ్యం, రక్షణ, ఇంధనం, స్థితిస్థాపకత వంటి రంగాలలో భాగస్వామ్యాన్ని విస్తరించడంపై ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ పర్యటన రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింతగా పెంపొందతుందని భావిస్తున్నారు. రెండు దేశాలకు, అలాగే ప్రపంచ సమాజానికి ఉజ్వల భవిష్యత్తును రూపొందించడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. అలాగే, మోదీ.. ట్రంప్‌తో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. అమెరికాలో నివసిస్తున్న భారతీయ అక్రమ వలసదార్లను వెనక్కి పంపిస్తున్న సమయంలో మోదీ, ట్రంప్ సమావేశం కాబోతుండటం ఆసక్తికరంగా మారింది. భారతీయ అక్రమ వలసదార్లపై కఠినంగా వ్యవహరించకుండా మోదీ తన మిత్రుడైన ట్రంప్‌ను ఒప్పిస్తారా? అనేది చూడాలి. అమెరికా పర్యటనలో ఎలాన్ మస్క్ సహా ప్రముఖ వ్యాపారవేత్తలతో మోదీ సమావేశం కానున్నారు.

## 350 కి.మీ.నిలిచిన వాహనాలు

- ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్

**టీ మీడియా,ఫిబ్రవరి 10, ప్రయాగ్‌రాజ్:**

ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తడం వల్ల భారీ ఎత్తున వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిద్దామని వచ్చిన లక్షలాది భక్తులు రహదారులపై చిక్కుకున్నారు. ఫలితంగా యూపీ పోలీసు యంత్రాంగం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో రాకపోకలను నిలిపివేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 300 కిలోమీటర్ల మేర వాహన రాకపోకలకు అంతరాయం కలిగినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

**ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే దారిలో ట్రాఫిక్ జామ్**

సుమారు 48 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నామని, 50 కిలోమీటర్లు వెళ్లేందుకు దాదాపు 12 గంటల సమయం పడతుందని ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల రద్దీని నియంత్రించలేని కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా

3లో..

## 14 కోట్ల మంది నష్టపోతున్నారు

- తక్షణమే జనగణన చేపట్టాలి'

**టీ మీడియా,ఫిబ్రవరి 10,ఢిల్లీ:**




జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సోనియా గాంధీ- రాజ్యసభ జీరో అవర్?లో తొలిసారి మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనేత : వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ డిమాండ్ చేశారు. జనగణన జరగకపోవడం వల్ల దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాజ్యసభలో జీరో అవర్?లో సోనియా గాంధీ తొలిసారి మాట్లాడారు.2011 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవడం వల్ల 14కోట్ల మంది లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారు. 140 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో 2013 సెప్టెంబరులో యూపీఏ హయాంలో జాతీయ ఆహార

3లో..

## మూడు రోజులు సూరీడు సుర్రు

- బయట తిరిగేవారు జాగ్రత్త
- రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు :ఐఎండీ

**టీ మీడియా,ఫిబ్రవరి 10, హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్రంలో సాధారణం కన్నా రెండు నుంచి నాలుగు డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావారణ కేంద్రం అధికారి రవీంద్ర కుమార్ వెల్లడించారు. సోమవారం రాష్ట్రంలో అత్యధికంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లుగా ఆయన వివరించారు.రాబోవు 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం : రాబోవు మూడు రోజుల పాటు తూర్పు, ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు రవీంద్ర కుమార్ వెల్లడించారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ ఏడాది ఒకటి, రెండు డిగ్రీల హెచ్చుదల కనిపిస్తున్నట్లుగా వివరించారు. రాష్ట్రంలోనే మెదక్ జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లుగా ఆయన తెలిపారు. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో 35 డిగ్రీల ఉష్ణోగ్రత

3లో..

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్

- మూడు రోజుల్లో నియమాక ప్రక్రియ పూర్తి
- విద్యాశాఖపై హైకోర్టు ఆగ్రహం



**టీ మీడియా,ఫిబ్రవరి 10, హైదరాబాద్ బ్యూరో :**
డీఎస్సీ 2008 అభ్యర్థులు ఏళ్ల తరబడి నియామకాల కోసం ఎదురు చూస్తున్నారని, కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా అమలు చేయరా అంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నరసింహారెడ్డిని హైకోర్టు ప్రశ్నించింది. కనీసం కోర్టు ఉత్తర్వులను అయినా గౌరవించాలని సూచించింది. మీరు మనుషులేనని, చిన్నచిన్న తప్పులు జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ఉందంది. కోర్టు దిక్కరణ కింద మీకు వ్యతిరేకంగా ఏదైనా వ్యాఖ్య రాస్తే ఉన్నత పదవుల్లో ఉన్న మీ భవిష్యత్తుకు ఇబ్బంది ఉంటుందని వ్యాఖ్యానించింది. 2008 డీఎస్సీకి సంబంధించి 1382 పోస్టుల భర్తీ వ్యవహారంపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ తిరుమల దేవిలతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ డీఎస్సీ 2008కి సంబంధించి 1,382 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకున్నామని, నియామకం చేపడతామనగా ధర్మాసనం జోక్యం చేసుకుంటూ కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, అలా కాని పక్షంలో అధికారులు హాజరుకావాల్సి ఉంటుందని ఉత్తర్వులు ఇచ్చామని గుర్తు చేసింది. ఉత్తర్వులు అమలు చేయనపుడు ఉన్నతాధికారులు ఎందుకు హాజరుకాలేదని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరించింది. కాస్త సమయం ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంతో హైకోర్టు అనుమతించింది. మధ్యాహ్నం తర్వాత పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నరసింహా రెడ్డి హాజరై ఎన్నికల కమిషన్ అనుమతి మంజూరు చేసిందని, నియామక ప్రక్రియ చేపట్టామని తెలిపారు. మూడు రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేస్తామనగా ధర్మాసనం స్పందిస్తూ కోర్టు ఉత్తర్వులను గౌరవించాలంది. ఏవేవో కారణాలతో నియమాకాలు జరగకపోవడంతో ఏళ్ల తరబడి వాళ్లు ఎదురుచూస్తు న్నారంటూ ఉత్తర్వుల అమలు కోసం తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

## అసలేం జరిగింది

30 వేల ఎస్జీటీ పోస్టుల భర్తీకి 2008 డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అయ్యాక డీఎడ్ అభ్యర్థులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించడంతో వివాదం మొదలైంది. 2008లో నోటిఫికేషన్లో డీఎడ్ అభ్యర్థులతో భర్తీ కాగా మిగిలిన 2367 పోస్టులను అర్హత సాధించిన బీఎడ్ అభ్యర్థులను ఏపీలో వలె కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని హైకోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో ఆదేశాలు జారీ చేసింది. 2367 మందికిగాను 1382 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలకు ఆసక్తి చూపారని, ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి రావడంతో నియామకాలకు కొంత గడువు కావాలంటూ హైకోర్టును ప్రభుత్వం గడువు కోరింది. ఎన్నికల నియమావళి కోర్టు ఉత్తర్వుల అమలుకు అడ్డంకి కాదని వాటిని అమలు చేయాల్సిందేనంటూ గత వారం తేల్చి చెప్పడంతో విచారణకు హాజరైన విద్యాశాఖ కమిషనర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**
ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి అనుమానాలు లేకుండా శిక్షణ ఇవ్వాలని – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత లో భాగంగా సోమవారం ఉదయం ఐ.డి.ఒ.సి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ లో మండల స్థాయి మాస్టర్ ట్రైనర్ లకు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని, పోలింగ్ సిబ్బంది తనకు తోచినట్లుగా వ్యవహరించడానికి వీలు లేదని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ పై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ లు ఇచ్చే ఎన్నికల నిర్వహణ శిక్షణను బాగా అర్థం చేసుకొని మండల స్థాయిలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అందువల్ల శిక్షణ ఏ స్థాయిలో ఉన్న ఎలాంటి అనుమానాలు లేకుండా అన్ని నివృత్తి చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ మండల ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహిస్తున్నందున బ్యాలెట్ బాక్సు ఏవిధంగా తెరవాలి, సీల్ ఏవిధంగా చేయాలి ఎన్నికల నిబంధనలు ఏవిధంగా ఉంటాయో ఫిజికల్ గా చూపించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఒ సురేష్, జడ్పి సీఈఓ యాదయ్య, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, మండల ట్రైనర్లు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి




**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా మున్సిపాలిటీలు, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు శుభ్రం చేసే మాన్యువల్ స్కావేంజర్లు ఎవరైనా ఉన్నారా అని ఈ .డి. ఎస్సి కార్పొరేషన్ అధికారిని వివరాలు కోరగా అలాంటి వారు ఇప్పుడు జిల్లాలో ఎవరూ లేరని నివేదిక ఇచ్చారు. మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా వర్తింప చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష భీమా పాలసీలు తప్పనిసరిగా చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఈ. డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హన్మంత్‌కి ఆహ్వానం

**టీ మీడియా, ఫిబ్రవరి 10,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు ఉదయం పలువురు డివిజన్లలోని కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని పలు శుభకార్యాలకు మరియు కల్యాణ పత్రికలు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరిన నియోజకవర్గ ప్రజలు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి 10, ఆత్మకూరు :**
అమరచింత పట్టణ మరియు మండలంలోని ప్రజలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల చెక్కులను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యూబ్ ఖాన్ ,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి , అమరచింత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ , వివిధ విభాగాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అమరచింత మండల మరియు పట్టణ ప్రజలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే


**టీ మీడియా, ఫిబ్రవరి 10,మేడ్చల్:**



కోంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఛాంద్ర విలాస్, సిల్వర్ లీఫ్, అపర్ణా పాల్మ్ గ్రోవ్స్, రాయల్ పార్క్-2 మరియు వడ్డేర బస్తీ ప్రాంతాల్లో రూ. 1.2 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను విప్పు ఎమ్మెల్యే శ్రీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వివేకానంద మాట్లాడుతూ, "నగరాభివృద్ధిలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య నీటి పారుదల సౌకర్యాలను అందించడానికి ఈ యు జి డి ప్రాజెక్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందిని. ప్రజలకు అధునాతన వసతులు అందించేందుకు తాను అన్నివిధాల కృషి చేస్తున్నానని అన్నారు. అనంతరం త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ యాదవ్, వినోద్, ప్రవీణ్ రావు, దప్పు కిరణ్, లక్మణ్, సంగీత రెడ్డి, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యశాల

**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**



జిల్లా విద్యాశాఖ ఉమ్మడి పరీక్షల విభాగం పక్షాన రెండు రోజులపాటు ప్రశ్నాపత్రాల రూపకల్పన కార్యశాలను నిర్వహిస్తున్నట్లు డిసిఇబి జిల్లా కార్యదర్శి యస్. చంద్ర శేఖర్ తెలియజేశారు. రెండవ సంగ్రహణాత్మక మదింపు(సమ్మేటివ్ అసెస్మెంట్ 2)పరీక్షల నిర్వహణ కొరకు ఒకటి నుండి తొమ్మిదవ తరగతుల వరకు తెలుగు ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు సిసిఇ పద్ధతిలో ప్రశ్నపత్రాలను తయారు చేయవలసి ఉంటుందనీ ఆయన తెలిపారు. విద్యార్థుల స్థాయి భేదాలను అనుసరిస్తూ బ్లూ ప్రింట్ (మార్కుల భారత్వం విధానం)ను అనుసరిస్తూ ప్రశ్న పత్రాలను తయారు చేయవలసి ఉంటుందనీ చంద్ర శేఖర్ విషయ నిపుణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ సురభి శ్రీనివాస్ రావు ఉపాధ్యాయ విషయ నిపుణులు యస్. శాంతాన్న, బైరోజు చంద్ర శేఖర్,శ్రీనివాస్ గౌడ్, విష్ణువర్ధన్,విష్ణు, సాబేర్,జ్యోతి,డా. బి.శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతను సన్మానించిన పలు సంఘాల నాయకులు

**టీ మీడియా,ఫిబ్రవరి 10,గోదావరిఖని :**



భారతీయ దళిత సాహిత్య అకాడమీ సావిత్రిబాయి పూలే ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైనా శుభసందర్భంగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ 7వ డివిజన్ నాయకులు కంకణాల మౌనిక రాజు ను సోమవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దేవి లక్ష్మి నర్సయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మదరాబోయిన రవికుమార్,వీరబోయిన రవి యాదవ్,ఆధ్వర్యంలో సన్మానం చేసి వారికి హృదయాపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ..కంకణాల మౌనిక రాజు,చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి వారికి అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది.పలువురు మాట్లాడుతూ...కంకణాల మౌనిక రాజు రాజకీయంగా,సేవా కార్యక్రమాలలో ముందు ఉంటారని వారిని గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు.రాజకీయంగా సేవా కార్యక్రమాలలో మరింత ఉత్సాహంగా ఉండాలని రాబోయే రోజుల్లో మంచి పదవులో ఉండాలని కార్పొరేటర్ గా గెలువాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధం వసంత,రవికుమార్, బండోజు సాయి కుమార్, పద్మావతి,ఆరీఫ్,విశాల్ ఠాకూర్,వెంకట్ స్వామి, ఓదెలు,మహేష్,తదితరులు ఉన్నారు.

## అంబులెన్సులో ప్రసవం

**టీ మీడియా,ఫిబ్రవరి 10, చిన్నంబావి:**



108అంబులెన్సులో సుఖప్రసవం
గోవర్ధనగిరి గ్రామానికి చెందిన నస్రిన్ బేగానికి పురిటి నొప్పులు రావడంతో పిహెచ్సి వీపనగండ్లకు వెళ్లారు అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వనపర్తి ఎం సి హెచ్ హాస్పిటల్ కి రిఫరల్ చేయగ చిన్నంబావి మండల 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గం మధ్యలో ప్రసవించి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు టెక్నీషియన్ నరేందర్, పైలట్ రవి, ఆశ వర్కర్ పార్వతి, తెలిపారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందిని అభినందించారు.

# పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎంపీ రావుల

**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**



కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామాలలో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి సోమవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం తమ ఇంటి దైవం అయిన వెంకటగిరి గట్టు శ్రీ శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించి రావుల వరలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొత్తకోట పట్టణములో నూతనంగా నిర్మించిన అంబా భావాని ఆలయములో శిఖర,గరుడ స్తంభ, కలుశ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయ పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనది అని భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత పాల్గొని సమాజములో శాంతి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దైవ దర్శనం,ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత ఆత్మస్థైర్యం కలుగుతాయని మంచి కార్యక్రమాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడు , మాజీ ఎంపీపీ మౌనిక మల్లేష్ , సి డి సి చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు గంగు బాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, శ్రీనివాసులు శెట్టి , బాలయ్య నాయుడు, గోకరయ్య , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పోస్టర్ విడుదల చేసిన మక్తల్ ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి 10, ఆత్మకూర్ :**
అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా రాజావళి దర్గా షరీఫ్ 414 వ ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ , %చీ=×% కోర్ కమిటీ మెంబర్ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, అమరచింత మండల పార్టీ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి , అమరచింత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేణు గౌడ్, వివిధ విభాగాలకు చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అమరచింత మున్సిపాలిటీ లోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీకి కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ శుభాకాంక్షలు

**టీ మీడియా, ఫిబ్రవరి 10, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అసెంబ్లీ విప్ గా నియమింపబడిన ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్ ని ఈ రోజు ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎర్.ఎస్ పార్టీ నాయకులు కార్తీక్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అంజి ముదిరాజ్, బాలు నేత, సతీష్ గటోజి, రషీద్, కొండా శ్రీనివాస్,తేజ యాదవ్, అభిరామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెయిర్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 10, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోనిగాజులరామారం,హెచ్ఏయల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెస్టి ఫుడ్ ఫెయిర్ లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వండిన రుచికరమైన వంటలు తిని కూన శ్రీశైలం గౌడ్ ఆనందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ముందుగా రుచికరమైన పదార్థాలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు సమసమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తిత్వం కూడ అలవర్చుకోవాలన్నారు. నైతిక విలువలు,నైపుణ్య అభివృద్ధి పెంపొందించే అంశాలపై దృష్టి సాధించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహమ్మద్ మెహబూబ్ అలీ, అకాడమిక్ డైరెక్టర్ మహమ్మద్ బిలాల్, ప్రిన్సిపల్ మంజుల సురేఖ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బేగ్, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న వెంకటేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం 21 వార్డుకు చెందిన గంధం శాంతన్న కు పక్షవాతం రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఆరోగ్యం సహకరించడం లేదు విషయం తెలుసుకున్న 21వ వార్డు కాంగ్రెస్ నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ, గంధం ఎల్లమ్మ కలిసి గంధం శాంతన్న ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా గంధం గోపాల్ కు కంటి ఆపరేషన్ చేసుకోవడం జరిగింది. గోపాల్ ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**




ఆరు పదుల వయసులో– పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని పై అతీఖ్ అహ్మద్ రిటైర్డు హెడ్ మాస్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండవల్లి (అలంపూర్ తాలూకా) స్కూలులో అదే నేను చదివిన మా పాఠశాలలో , నిర్వహించాలని – నేను పాల్గొనాలని. ఆ వేడుకలను తనివితీరా ఆస్వాదించాలని, టీచర్స్ ను, మిత్రులను , అలరించాలని తెగ కోరిక గా ఉండేది . నాకు 45 ఏళ్ళ తర్వాత, ఆ కోరిక తీరింది అన్నారు. పూర్వ విద్యార్థుల, అపూర్వ కలయిక, తీపి జ్ఞాపకాలు అందరితో పంచుకున్నారు.

## ఆరవ రోజు కొనసాగిన నిరసన

- చర్చలు జరిపిన ఆసుపత్రి సూపర్డెంట్

**టీ మీడియా,ఫిబ్రవరి 10, ఆత్మకూరు :**




ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పరిస్థితి కార్మికులు సెక్యూరిటీ కార్మికులు, పేషంట్ కేర్ సూపర్వైజర్లతో చర్చలు జరిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరి నారాయణ. ఆందోళన విరమించిన ఆసుపత్రి కార్మికులు. ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు 9 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లింపులు నిర్లక్ష్యం నిరూపిస్తూ చేపట్టిన ఆసుపత్రి కార్మికుల నిరవధిక ఆందోళన ఆరవ రోజుకు చేరుకుంది. ధర్నా శిబిరం దగ్గరికి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరి నారాయణ చేరుకొని కార్మికులతో చర్చలు జరిపారు. కార్మికులు లేవనెత్తిన అంశాలపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపి కార్మికులకు వారం రోజుల్లో తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు నిరవధిక ఆందోళన విరమించి విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి నారాయణ డాక్టర్ నిసార్ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.శ్రీహరి, జిల్లా కార్యదర్శి మోష ఆస్పత్రి బ్రాంచ్ యూనియన్ నాయకులు కార్మికులు సత్తార్ బాలరాజ్ అరుణ్ మోహిన్ పార్వతమ్మ చెన్నమ్మ నాగమ్మ బాలకిష్టమ్మ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చగా ఉన్న రాష్ట్రంలో నిప్పులు పోసిన కాంగ్రెస్

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**
పచ్చగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అమలు కానీ హామీలు 420 హామీలతో ప్రజలను గందరగోళంలోకి నెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పచ్చగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నిప్పులు పోసినట్లు చేసిందని జిల్లా పార్టీ అధ్యక్షులు వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీ ధర్ లు అన్నారు. సోమవారం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రామంలో పెద్దమందడి బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజల ప్రక్షాళన నిలబడి పోరాడుతూనే ఉంటుందని వారు అన్నారు.



## కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఏమైంది?

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ముఖ్యమంత్రితో కలిసి కామారెడ్డిలో పీసీ డిక్లరేషన్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం బీసీ సబ్ ప్లాన్ ప్రకటిస్తానని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ది అని వారన్నారు. ఇటీవల చేసిన సర్వే బోగస్ సర్వే అని వారన్నారు. రీ సర్వే నిర్వహించి బీసీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు అన్నారు. ఇటీవల చేసిన సర్వే భోగ సర్వే అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ నే అన్నాడని వారు గుర్తు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆరాటం

ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకుండా కాలయాపన చేసుకుంటూ పోతున్న కాంగ్రెస్ మరోసారి ప్రజలను మభ్యపెట్టడం కోసం ప్రయత్నిస్తుందని వారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని మరోసారి ప్రజలను మోసం చేసేందుకు గ్రామాలలో మళ్ళీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల పేర్లు తోటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రులు గ్రామాలలో తిరుగుతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ దయాకర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, సింగిల్ విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, నాయకులు రాజమహేందర్ రెడ్డి, కోట్ల వెంకటేష్, కృష్ణారెడ్డి, సేనాపతి, పురుషోత్తం రెడ్డి, బాల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గణేష్, మలక్ సురేష్, అంజి, శివారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- అభివృద్ధి పనులు శంకుస్థాపనలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 10, వనపర్తి బ్యూరో :**
స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపైనే కాంగ్రెస్ పార్టీ పూర్తి దృష్టి సారిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లకు డ్రైనేజీల నిర్మాణాలకు బీటీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సూరాయిపల్లి గ్రామంలో సిఆర్అర్,ఎస్సీపి నిధులు 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉప్పర్ పల్లి గ్రామంలో ఉప్పరపల్లి నుంచి మంగంపల్లి గ్రామానికి రూ.2 కోట్ల 53 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో నిధుల నుంచి 10 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. సోలిపురం గ్రామంలో నిధుల నుంచి 15 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. రుక్కనపల్లి గ్రామంలో నిధుల నుంచి 5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆగారం గ్రామంలో 5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కమలుద్దీన్ పురం గ్రామంలో 30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు డ్రైనేజీలకు పనులకు సంబంధించిన శంకుస్థాపనలు చేశారు. వెంకటం పల్లి 20 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతను ప్రోత్సహిస్తాం

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద





**టీ మీడియా, ఫిబ్రవరి 10మేడ్చల్ :**
సుభాష్ నగర్‌లోని లిటిల్ స్టార్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన "రోబోటిక్ గాల అండ్ టెక్ టోపియా" సైన్స్ ఫెయిర్ ను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ పై ఆసక్తి పెంచుకోవడం చాలా అవసరం. ఈ విధమైన ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను మరియు పరిశోధనా ధోరణిని ప్రోత్సహిస్తాయి అని, విద్యార్థుల సృజనాత్మకతకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని, ఈ ఫెయిర్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టులు వారి పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా చేస్తాయి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, నదీం రాయి, బౌరంపేట్ కౌన్సిలర్ బాల్ రెడ్డి, సిద్ధిఖీ, యాదగిరి హరిబాబు ప్రభాకర్ హరీష్ మరియు స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ అల్తాఫ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు ఒసమా, హెచ్ఎం స్వప్న ఇన్చార్జి సుకన్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతి పంపు మాయం



**టీ మీడియా,ఫిబ్రవరి 10, చిన్నంబావి:**
చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో ఐదవ వార్డులో ఉన్నటువంటి ప్రజల దహర్తిని తీర్చే చేతిపంపు బోరును తొలగించి నేటికి నెల రోజులు అవుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కాలనీ ప్రజలు స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్పెషల్ ఆఫీసర్ కు, ఎంపీడీవో కు, ఫిర్యాదు చేసి గత కొన్ని రోజులు అవుతున్న బోరింగును అక్రమంగా తొలగించి ఇంకుడు గుంత చేసిన అధికార పార్టీ వ్యక్తిపై అతనికి సహకరిస్తున్న అధికార పార్టీ నాయకుని కి అధికారులు భయపడుతున్నారు. మేము అడిగితే రెండు రోజుల్లో పునరుద్ధరిస్తాం అని చెబుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసి ఇరవై రోజుల అవుతున్న ఎలాంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టకుండా కేసింగ్ పైపు పెట్టి మరమ్మతులు చేస్తున్నారని చెబుతున్నారు తప్ప యధావిధిగా బోరు పనిచేసే విధంగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు బోరును యధావిధిగా పునరుద్ధరించకుంటే చిన్నంబావి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని కాలనీ ప్రజలు ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, తగరం నరసింహ, బిజెపి నాయకులు, చల్ల మధు, రాజు, లంకపల్లి వినోద్, సాయికుమార్, రమేష్, శీను, జీవన్, వీరితోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





## 350 కి.మీ.నిలిచిన వాహనాలు

(మొదటిపేజీ తరువాయి..)
ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేసినట్లు వదంతులు వెలువడ్డాయి. అయితే అవి అసత్య వార్తలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కొట్టిపారేశారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఎనిమిది రైల్వేస్టేషన్లు సజావుగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ల నుంచి ఆదివారం 330 రైళ్లు బయలుదేరినట్లు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తుల వాహనాల కారణంగా కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్‌జాం అయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మరో రెండు రోజులు ప్రయాగ్‌రాజ్ యాత్ర వాయిదా వేసుకోవాలని కుంభమేళాకు వెళ్లే భక్తులకు విజ్ఞప్తి చేశారు.

**'భక్తులూ మనుషులే- కనికరించండి!'**
ప్రయాగ్‌రాజ్‌కు దారితీసే మార్గాల్లో భారీ ట్రాఫిక్‌జామ్ నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్‌పై సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాహాకుంభమేళా ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రాఫిక్‌జాం కారణంగా రహదారులపై చిక్కుకున్న లక్షలాది మంది భక్తులు ఆకలి, దాహంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడం వల్ల భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. సామాన్య భక్తులూ మనుషులే అనీ మానవతా దృక్పథంలో వాళ్లకీ అత్యవసర ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

**'ప్లేస్ చాలక రైలు ఇంజిన్‌లోకి జనం**
ప్రయాగ్‌రాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహానియాలో 16 కిలోమీటర్లు, వారణాసి మార్గంలో 12 నుంచి 15 కలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయినట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. విపరీతమైన రద్దీ కారణంగా రైలు ఇంజిన్‌లోకి కూడా ప్రయాణికులు ప్రవేశిస్తున్నారని, కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జాం కారణంగా జనజీవనం స్తంభించిందని మండిపడ్డారు. మహాకుంభమేళాలో ఇప్పటివరకు దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!**
ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే జబల్‌పూర్-రేవా రహదారిపై దాదాపు 350 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారతదేశ చరిత్రలో ఇంతలా రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం చాలా అరుదు. ఇప్పటికి ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్ చైనా పేరిట ఉంది. చైనా రాజధాని బీజింగ్?లో 2010లో 100 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు 12 రోజుల పాటు ప్రజలు అప్పుడు ట్రాఫిక్‌లో ఇరుక్కున్నారు. ఇది గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి కూడా ఎక్కింది. 2012లో బ్రెజిల్?లోని సావోల పాలోలో 300 కిలోమీటర్లు జామ్? అయిన ట్రాఫిక్?లో వాహనదారులు 12-15 గంటలు చిక్కుకుపోయారు.

## 14 కోట్ల మంది నష్టపోతున్నారు

(మొదటిపేజీ తరువాయి..)
భద్రతా చట్టాన్ని తీసుకొచ్చాం. కొవిడ్ సంక్షోభ సమయంలో లక్షలాది పేద కుటుంబాలను ఆకలి నుంచి రక్షించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషించింది. ఇప్పటికీ 2011 జనాభా లెక్కల ఆధారంగానే లబ్ధిదారుల కోటాను నిర్ణయిస్తున్నారు.సోనియా గాంధీ.

**దేశ చరిత్రలో ఇదే తొలిసారి : సోనియా గాంధీ**
స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటిసారి పదేళ్లకు ఒకసారి చేపట్టే జనగణన నాలుగేళ్లు ఆలస్యం అయ్యిందని సోనియా గాంధీ తెలిపారు. "2021కల్లా జనగణన చేపట్టాల్సి ఉంది. కానీ ఇప్పటికీ జనగణన ఎప్పుడు జరుగుతుందో స్పష్టత లేదు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఈ ఏడాది కూడా జనగణన జరగదని అర్థమవుతోంది. జనగణన జరగకపోవడం వల్ల 14 కోట్ల మంది అర్హతగల భారతీయులు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద వారికి లభించాల్సిన ప్రయోజనాలను కోల్పోతున్నారు. జనగణనను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. అర్హులైన వారందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రయోజనాలు అందేలా చూడాలి. ఆహార భద్రత ఒక ప్రత్యేక హక్కు కాదు. ఇది ప్రాథమిక హక్కు" అని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు.జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని 2013లో యూపీఏ సర్కార్ తీసుకొచ్చింది. ఈ చట్టం కింద గ్రామీణ ప్రాంత ప్రజలకు 75 శాతం, పట్టణ ప్రజలకు 50 శాతం వరకు సబ్సిడీతో ఆహార ధాన్యాలను అందించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం లబ్ధిదారులను దాదాపు 81.35 కోట్లుగా అంచనా వేసింది. ప్రస్తుతం ఆహార భద్రతా చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఆహార ధాన్యాలను ఉచితంగా అందిస్తోంది.

## మూడు రోజులు సూరీడు సుర్రు

(మొదటిపేజీ తరువాయి..)
రికార్డైనట్లుగా రవీంద్ర కుమార్ తెలిపారు. హైదరాబాద్?లో 32 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లుగా ఆయన వెల్లడించారు.రాబోవు మూడు రోజుల్లో ఖమ్మం, భద్రాచలంతో పాటు ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ లాంటి ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో ఈ రోజు మెదక్ జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఒకటి నుంచి రెండు డిగ్రీల హెచ్చుదల కనిపిస్తోంది. "- రవీంద్ర కుమార్, వాతావరణ కేంద్రం అధికారి

**పొగమంచు అధికంగా ఉండే అవకాశం**
వాయువ్యం దిశ నుంచి వీచే గాలుల్లో తేమశాతం అధికంగా ఉండటం వల్ల ఉక్కపోతకు అవకాశం ఉంటుందని వాతావరణ అధికారి రవీంద్రకుమార్ తెలిపారు. దీనివల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పొగమంచు ప్రస్తుతం తగ్గిందని ఉటవీ ప్రాంతాలు అధికంగా ఉన్న ఆదిలాబాద్, ములుగు జిల్లాలు లాంటి ప్రాంతాల్లో పొగమంచు అధికంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.

# సర్పంచ్ ఏకగ్రీవం కోసం వేలం పాట

- సీటు కోసం ఎంతైనా తగ్గేదే లే




**టీ మీడియా,ఫిబ్రవరి 10, మహబూబ్‌నగర్ :**
ఎక్కడైనా సర్పంచ్‌ను ఎన్నిక ద్వారా ఎన్నుకుంటాం. లేకపోతే ఏకగ్రీవంగా ఎన్నుకుంటాం. ఇంకా కాకపోతే ఊరికి ఫలానా పనులు చేస్తామంటూ ముందే అగ్రిమెంట్ రాసుకుని ఎన్నుకుంటాం. కానీ ఈ గ్రామ సర్పంచ్‌ను మాత్రం ఎలా ఎన్నుకున్నారో తెలిస్తే ఆశ్చర్యపోయి, ఇలా కూడా ఎన్నుకుంటారా? అని ముక్కున వేళ్లేసుకోవాల్సిందే. సర్పంచ్ ఎన్నిక కోసం ఈ గ్రామ ప్రజలు ఏకంగా వేలం పాట నిర్వహించారు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలోని గోకులపాడు గ్రామంలో ఆదివారం జరిగింది. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ కూడా వెలువడలేదు. కానీ ఈ పంచాయతీలో సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఏకంగా వేలం పాట నిర్వహించడం అందరి నోటా చర్చనీయాంశమైంది. ఈ గ్రామంలో సర్పంచ్ పదవి కోసం కొందరు ఆశావహులు పోటాపోటీగా వేలం పాడారు. ఇలా వేలం పాట రూ.25 లక్షల వరకు వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ ఊరితో పాటు చుట్టుపక్కల ఊర్లలోని ఏ నలుగురు ఒక దగ్గర చేరినా, ప్రధాన కూడళ్లు, టీస్టాళ్ల వద్ద ఇదే విషయంపై జోరుగా చర్చ నడుస్తోంది. ఈ విషయం ఆ నోటా ఈ నోటా అందరికీ తెలిసిపోవడంతో గ్రామస్థులు మరో రకంగా తమ వాదనను వినిపిస్తున్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గొర్ల సవాలు నిర్వహించామని చెబుతున్నారు. సర్పంచి ఎన్నిక కోసం వేలం పాట నిర్వహించలేదని గ్రామస్థులు కొట్టి పారేస్తున్నారు. అయితే ఈ విషయం గురించి ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. కానీ ఇలాంటి వాటి వల్ల గ్రామాలు అభివృద్ధి లేకుండా కనుమరుగు అయ్యే అవకాశం ఉందని కొందరి వాదన.

**సర్పంచ్ పదవికి రూ.2 కోట్లు**
గతేడాది అక్టోబర్‌లో కూడా ఇలాంటి న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవెల్లి గ్రామ పంచాయతీకి చెందిన వ్యక్తి తనను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.2 కోట్లు ఇస్తానని పేర్కొన్నారు. దీంతో ఈ విషయంపై పోస్టు అప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఎర్రవెల్లి గ్రామానికి చెందిన పూల మద్దిలేటి అనే వ్యక్తి సర్పంచ్‌గా తనను ఎన్నుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. పోటీ లేకుండా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి చేస్తానని, రూ.2 కోట్లను పంచాయతీ పరిధిలోని ప్రజలకు పండుగల సందర్భంగా ఇస్తానని తెలిపారు.

**పదవి కోసం అగ్రిమెంట్**
ఇంకోవైపు అదే ఏడాది వరంగల్ జిల్లాలోని దరావత్ బాలాజీ అనే వ్యక్తి తనను సర్పంచ్‌గా ఏకగ్రీవం చేస్తే సొంత డబ్బులతో గ్రామంలో బొడ్రాయి, పోచమ్మ తల్లి, ఆంజనేయ స్వామి గుళ్లు కట్టిస్తానని, అలాగే విగ్రహాలు పెట్టిస్తానని హామీ ఇచ్చాడు. అంతే కాకుండా బొడ్రాయి పండగ రోజు ఖర్చుల కోసం ప్రతి ఇంటికి రూ.1000 చొప్పున పంచుతానని మాటిచ్చాడు. ఇందుకు ఎవరూ నామినేషన్ వేయకుండా ఉండే విధంగా అగ్రిమెంట్‌ను రాసుకున్నారు.

## కేజ్రీవాల్‌కి పూర్వ వైభవం సాధ్యమేనా ..?

(మొదటిపేజీ తరువాయి...)
పార్టీలో ఉండే ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించింది. కేజ్రీవాల్ పార్టీ సుప్రీం అయినా సరే.. ఆయనే సీఎం సీటులో కూర్చోవాలి.. వేరేవాళ్లకు ఆ అర్హత లేదన్నట్లు సాగడం ఏ నైతికవిలువలు చెబుతుంది.

**రాజకీయ తప్పటడుగులు**
ఇక కేజ్రీవాల్ చేసిన మరో అతిపెద్ద తప్పిదం ఆయన కాంగ్రెస్‌తో అంటకాగడం. రాజకీయ అనుభవరాహిత్యం కావొచ్చు.. పాలిటిక్స్‌లో సహజమేనని భావించి ఉండొచ్చు. ఢిల్లీలో ఆయన ఉద్యమం నడిపిందే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా.. యూపీఏ2లో జరిగిన స్కామ్‌లను ఆయన జనాల్లోకి బలంగా తీసుకెళ్లారు. అటు ఢిల్లీలో షీలాదీక్షిత్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. కానీ అదే కాంగ్రెస్‌తో అధికారం పంచుకున్నారు. అయినా ప్రజలు సుపరిపాలన అందిస్తారన్న నమ్మకంతో మళ్లీ 2015లో ఆప్‌ని సొంతంగానే గెలిపించారు. కానీ బీజేపీ అధినాయకత్వంలోని నరేంద్ర మోదీ, అమిత్‌షాలపై ద్వేషంతో కాంగ్రెస్ కూటమితో కేజ్రీవాల్ జతకట్టారు. ఇండియా కూటమికి దగ్గరయ్యారు. రాజకీయ అరంగేట్రానికి ముందు ఇండియా కరప్షన్ అగెనెస్ట్ నినాదమే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కేజ్రీవాల్ ప్రారంభించారు. కానీ రాజకీయాల్లో నిరంతరం ఆయన కాంగ్రెస్ పార్టీకి దగ్గరగా ఉంటూ వచ్చారు.

**హద్దులు మీరిన సంక్షేమం..!** ప్రజలకు సంక్షేమం అవసరం.. కానీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కాకూడదు. కనీస అవసరాలు తీర్చడంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు కేజ్రీవాల్. సురక్షిత మంచినీరు అందించే ప్రయత్నం చేశారు. మురికివాడల్లోనే కాదు మధ్యతరగతి ప్రజలకు కూడా ఇది అవసరం. దీనిని ప్రజలు స్వాగతించారు. నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ స్కూల్స్‌లో సదుపాయాలు మెరుగుపరిచారు. ప్రైవేటుకు దీటుగా విద్యనందించి తన మార్కు చూపించారు. ఇది ప్రజలకు మరింత చేరువ చేసింది. ఇక మురికివాడల్లో వైద్యానికి నోచుకోని పేదలకు మోహల్లా క్లీనిక్‌లు తీసుకొచ్చారు. ఢిల్లీలో కేజ్రీవాల్ తొలి ప్రభుత్వంలో తీసుకొచ్చిన సంస్కరణలు అందరిని ఆకర్శించాయి. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. అయితే ఇదంతా సంక్షేమమే ప్రజలకు విద్య, వైద్యం ప్రాథమిక హక్కు. అందించడం ప్రభుత్వ బాధ్యత కూడా. చేయడాన్ని అంతా స్వాగతించారు. ఉన్నత విద్యావంతుడు అయిన కేజ్రీవాల్ కూడా దేశమంతా వ్యాప్తి చెందిన ఉచిత తాయిలాల ట్రాప్‌లో పడ్డారు. గెలుపు ఒక్కటే లక్ష్యంగా ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చారు. కొన్ని రాష్ట్రాల్లో ఉచితాలు పనిచేసి ఉండొచ్చు దీనికి కారణం అక్కడ ఉండే పేదరికం, నిరక్షరాస్యత. కానీ ఢిల్లీ ఇందుకు పూర్తిభిన్నమైన రాష్ట్రం. ట్యాక్స్ రూపంలో కట్టే డబ్బులను పప్పుబెల్లాల్లా పంచిపెడతామంటే జనాలు సహిస్తారా.. అక్కడ వేతనజీవులు, పన్నులు చెల్లించే చిరువ్యాపారులు కేజ్రీవాల్‌కు దూరమయ్యారు. 54శాతం నుంచి 43శాతానికి ఓట్లు పడిపోవడానికి కారణం అదే. ఆప్‌కి ఏకంగా పది శాతం ఓట్లు పడిపోయాయి. వారి ఆగ్రహానికి కేవలం ఉచిత పథకాలే కాదు.. నగరంలో తగ్గిస్తామన్న ట్రాఫిక్ తగ్గలేదు. ఇక పోల్యూషన్ కంట్రోల్ ఎక్కడా లేదు. యుమునా నది ప్రక్షాళనపై హామీలకే పరిమితం అయ్యారు. ఇవన్నీ కూడా కేజ్రీవాల్‌ను మొదట్లో భుజానికి ఎత్తుకున్న వర్గాలను మళ్లీ దూరం చేశాయి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కేజ్రీవాల్ విఫలం అయ్యారు. ఫలితం 2025 ఎన్నికల్లో 22 స్థానాలకు పరిమితమై అధికారం కోల్పోయారు. అనతికాలంలోనే రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కేజ్రీవాల్.. మళ్లీ పూర్వవైభవం సాధించగలరా? ఏమో కాలమే సమాధానం చెప్పాలి.

## మృతదేహానికి రెండు రోజులు చికిత్స

- తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో
- మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్

**టీ మీడియా,ఫిబ్రవరి 10, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లోని మదీనాగూడ సిద్ధార్థ ఆసుపత్రిలో చనిపోయిన మహిళకు రెండు రోజులుగా చికిత్స చేశారన్న వార్తలు కలకలం రేపాయి. కడపకు చెందిన పేషెంట్ సుహాసిని జనవరి 12న జాయిన్ కాగా .. శనివారం నిమ్స్?కు తీసుకెళ్లమని సిద్ధార్థ ఆసుపత్రి వైద్యులు సలహా ఇచ్చారు. అక్కడ పేషెంట్ చనిపోయిందని నిమ్స్ వైద్యులు చెప్పడంతో వివాదం మొదలైంది. రెండు రోజుల క్రితమే చనిపోగా డబ్బుల కోసం చికిత్స చేస్తున్నట్లు నటించారని బాధితులు ఆందోళనకు దిగారు. విషయం తెలిసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆసుపత్రి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారులు ఆస్పత్రికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు, వైద్యులు బృందం ఆస్పత్రిలో తనిఖీలు చేశారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కడపకు చెందిన సుహాసిని జనవరి నెలలో 12వ తేదీ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్?లో అడ్మిట్ అయిందని, అప్పటి నుంచి వెంటిలేటర్??పై చికిత్స చేశారని తెలిపారు. తరువాత నిమ్స్?కు తీసుకెళ్లాలని సూచించారు. అక్కడకు వెళ్లగా సుహాసిని మృతి చెందిందని అక్కడ డాక్టర్లు చెప్పడంతో తిరిగి సిద్ధార్థ హాస్పిటల్?కు తీసుకోని వచ్చారని డీఎంహెచ్?వో తెలిపారు. అమ్మాయికి ఎటువంటి చికిత్స నిర్వహించారు, ఏ ఏ మందులు వాడారు అనేది తెలుసుకుంటున్నామని అన్నారు. బాధితులను సంప్రదించి వారి వివరాలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

**చర్యలు తప్పకుండా తీసుకుంటాం**
హాస్పిటల్?లో పేషంట్ చికిత్స పట్ల ఎమైనా నిర్లక్ష్యం జరిగిందా అనే విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. హాస్పిటల్ రిజిస్ట్రేషన్?కు సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని, హాస్పిటల్?పై చర్యల్లో భాగంగా ఆపరేషన్ థియేటర్స్ క్లోజ్ చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో మళ్లీ తనిఖీలు నిర్వహించి పూర్తి రిపోర్ట్? తర్వాత తప్పు జరిగితే హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జరిగిన నష్టానికి చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఆయన వివరించారు.

హాస్పిటల్?లో పేషంట్ చికిత్స పట్ల ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా అనే విషయంపై విచారణ చేస్తాం. హాస్పిటల్?పై చర్యల్లో భాగంగా ఆపరేషన్ థియేటర్స్ క్లోజ్ చేస్తున్నాం. తప్పు జరిగితే హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది - వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో

**అసలేం జరిగింది**
కడపకు చెందిన సుహాసిని జనవరి నెలలో 12వ తేదీ సిద్దార్థ న్యూరో హాస్పిటల్?లో జాయిన్ చేశారు. అప్పటి నుంచి వెంటిలేటర్?పై వైద్యులు చికిత్స అందించారు. శనివారం రోజున సుహాసిని నిమ్స్?కు తరలించాలని సూచించారు. నిమ్స్?కు తీసుకుని వెళ్లగా పేషెంట్ అప్పటికే మృతి చెందిందని తెలిపారు. పేషెంట్ కుటుంబ సభ్యులు సిద్ధార్థ ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు. సుహాసిని చనిపోయిన తమకు తెలియజేయకుండా, డబ్బుల కోసం చికిత్స చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# అడ్మిన్లు బీ కేర్ ఫుల్

- మీరు జైలుకు వెళ్లే అవకాశం ఉంది
- తండేల్ సినిమా పైరసీపై అల్లు అరవింద్ ఆగ్రహం

**టీ మీడియా,ఫిబ్రవరి 10, హైదరాబాద్ బ్యూరో:**
అంతా తెలిసే, కావాలని చిత్రాన్ని పైరసీ చేస్తున్నారని 'తండేల్' సినిమా నిర్మాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నాగచైతన్య కథానాయకుడిగా, సాయిపల్లవి హీరోయిన్?గా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రాన్ని పైరసీ చేసి ఆన్‌లైన్‌లో పెట్టారు. అంతేకాదు, ఏపీఎస్ ఆర్టీసీ బస్సులోనూ ప్రదర్శించారు. దీనిపై చిత్ర నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు.

పైరసీ సెల్‌ను ఇంకా బలోపేతం చేయాలి : ఫిల్మ్ ఛాంబర్ చర్యల వల్ల కొన్ని ఏళ్లుగా సినిమా పైరసీ జరగడం లేదని, అయితే రెండు నెలల నుంచి మళ్లీ ఈ రాక్షసి విరుచుకుపడుతోందని అల్లు అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. 'గేమ్ ఛేంజర్'ను ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారన్నారు. చాలా ప్రయత్నాలు చేసి, లింక్‌లు తొలగించినట్లుగా వివరించారు. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పనిచేస్తూ ఉంటారని అల్లు అరవింద్ పేర్కొన్నారు. క్వాలిటీ ప్రింట్ ఎక్కువగా వచ్చేస్తోందని అల్లు అరవింద్ అన్నారు. వాట్సప్ గ్రూపుల్లో సంబంధిత లింకులను ఫార్వర్డ్ చేస్తున్నారని తెలిపారు. ఇలా చేస్తున్నటు వంటి వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల అడ్మిన్‌లను గుర్తించామన్నారు. వారి సమాచారాన్ని సైబర్ క్రైమ్ విభాగం దృష్టికి తీసుకెళ్లామని అల్లు అరవింద్ తెలిపారు. వారందరినీ అరెస్ట్ చేయిస్తాం అని ఆయన తెలిపారవాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు బీ కేర్ ఫుల్. మీరు జైలుకు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నాము. ఇదొక నేరం. ఇప్పుడు సైబర్ విభాగం సెల్స్ బాగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు మిమ్మల్ని పట్టుకోవడం కూడా సులభమే. కొంతమంది వెబ్‌సైట్లలోనూ పెడుతున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో 'తండేల్' సినిమా పైరసీ ప్రింట్ ప్రదర్శించడం దారుణం. మూవీ సక్సెస్‌ను ఆస్వాదించే సమయంలో ఇదొక ప్రతిబంధకంగా మారింది. పైరసీ సెల్‌ను మరింత బలోపేతం చేయాలి. ( అల్లు అరవింద్, ప్రముఖ నిర్మాత)

కేబుల్ ఆపరేటర్‌లకు కూడా మా హెచ్చరిక. మా సినిమాలోని క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతాం. తండేల్' పైరసీ చేస్తే 9573225069 నెంబర్?కు మెసేజ్ చేయండి. సాక్ష్యాలు ఉంటే, కచ్చితంగా న్యాయపోరాటం చేస్తాం (బన్నీవాసు, నిర్మాత)

ఆఫ్రికన్ దేశాల్లో ఉన్న ఐపీల నుంచి మూవీ : తండేల్ చిత్రం' పైరసీ కాపీ 100శాతం ఓవర్సీస్ నుంచే వచ్చిందని బన్నీవాసు తెలిపారు. ఇది తమిళ ప్రింట్ నుంచి వచ్చిందని అన్నారు. దానికి తెలుగు ఆడియో కలిపారని వివరించారు. ఆఫ్రికన్ దేశాల్లో ఉన్న ఐపీ అడ్రస్‌ల నుంచి ప్లే చేస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించామని వివరించారు. అక్కడ పెద్దగా మనకు సైబర్ సపోర్ట్ ఉండదని తెలిపారు. ఈ విషయంలో నిర్మాతలకు మన ప్రభుత్వం చాలా బాగా సపోర్ట్ చేస్తోందన్నారు. పైరసీ చేసిన వాళ్లకి, దాన్ని డౌన్‌లోడ్ చేసుకున్న వాళ్లకీ కేసులు వర్తిస్తాయని బన్నీ వాసు హెచ్చరించారు.